# పసిహృదయం

సులోచన

కిష్టుడికి యెనిమిదో యేడు. అయిదో క్లాసు చదువుతున్నాడు. వాడి తండ్రికి ఏదో ఆఫీసులో నెలకు నూటయాభై రూపాయలు జీతం.

'తనకిప్పుడూ బేడ కావాలి?' ఎలా వొస్తుంది? ఇదీ ఆలోచన కిష్టుడికి. పాపం ఈ ఆలోచన కిష్టుడిలో గత నెలరోజుల్నుంచీ అంతో ఇంతో వుండి బాధిస్తూనే వొచ్చింది.

కిష్టుడికి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు. ఇదేమంత పెద్ద సంసారం కాదు. తండ్రి సంపాదించే సంపాదన ఈ సంసారాన్ని సులువుగా ఈడొచ్చు. ఇంకా పైగా తండ్రి లంచాలు పబ్లిగ్గా కాకపోయినా చాటుగానైనా తీసుకొంటూనే వున్నాడు. కిష్టుడికి బేడ యివ్వటంలో—ఆ సంసారం యేవిధంగానూ ఆర్థికంగా దెబ్బతినదు. ఈ ఆలోచన తన తండ్రిలో ఎందుకని లేదో అర్థం కాలేదు కిష్టుడికి. కానీ తన తండ్రిని తెగించి —"నాన్నా! నాన్నా! ఒక బేడ కావాలి, ఇవ్వు?" అని ఎన్నడూ అనలేద, అనలేడు కూడాను. భయం. తండ్రికి కొడుకు భయపడాల్సిన కంటె తను ఎక్కువ భయపడుతున్నాడేమో అన్న అనుమానం కిష్టుణ్ణి వ్యథలో పెడుతుంది. అథవా తెగించి గుండెని గుప్పెట్లోకి తెచ్చుకొని అడిగితే "ఎందుకు? ఏం చేస్తావు?" అన్న కఠినమైన, జవాబులు చెప్పటానికి అనువుగా లేని ప్రశ్నలు వేస్తాడు. తను యేమని జవాబు చెప్పగలుగుతాడు? తండ్రిముందు, బల్లోకి పోకపోతే చింత బెత్తం విరగగొట్టే తండ్రిముందు —

కిష్టుడికి బేడ ఎందుకు కావాలో నిజానికి కిష్టుడికే పూర్తిగా అర్థం కాదు. ఎందుచాతంటే బేడైతే కావాలనే వాంఛ బలంగా వుంది కానీ ఆ బేడతోటి తనేం చేయాలని సంకల్పించాడో ఆలోచించలేదు. ఆ కోర్కె బలవత్తరం కావటంలో ఇది కూడా ఆలోచించటం అవసరంగా కనబడక పోవటం కిష్టుడి తప్పు కాదు. అయితే ఒకటి, తనకి గనుక ఒక అణావో, బేడో వుంటే, ఆ నాణాల మీద తనకి పూర్తి స్వాతంత్ర్యముంటే తనేం చేయగలడో తెల్సుకోవాలని వుంది కిష్టుడికి. కాని ఈ అవకాశం ఇంతవరకూ లభించనే లేదు.

వెంకటకృష్ణయ్య దగ్గర కిష్టుడు ప్రవేటు చదువుతున్నాడు. వొచ్చే ప్రైవేట్ పరీక్షలో హైస్కూల్లో ఫస్టుఫారంలో కిష్టుణ్ణి చేర్పించే బాధ్యతని భుజస్కంధాలపై మోపుకున్నాడు వెంకటకృష్ణయ్య. అలాగైతేనే డబ్బునిస్తానన్నాడు కిష్టుడి తండ్రి. కిష్టుడి తండ్రి పేరు శివరామయ్య. పిల్లలు భావిలో గొప్పవాళ్లు కావాలంటే- తల్లిదండ్రులు చిన్నప్పుడే కట్టుదిట్టాల్లో పెట్టి జాగ్రత్త పరచాలి. అనే వాదం శివరామయ్యది. ఆయన పిల్లలకి ఎన్నడూ ఏ సందర్భంలోనూ పూర్తి స్వాతంత్ర్యాలు యివ్వలేదు. తన మాట వినకపోయినా, బల్లోకి పోక పోయినా శివరామయ్య తన సంతానాన్ని హింసించేవాడు.

తెల్లవారగానే లేచి- ఎండ బయటికి రాకముందే కాలకృత్యాలు తీర్చుకొనే అలవాటు తండ్రి నేర్పిందే కిష్టుడికి. శివరామయ్య చాలా నియమాలు కలవాడు గాబట్టి తన నియమాలు, ఆచారాలు కూడా కొడుక్కు నేర్పితే బాగుపడతాడనే నమ్మకం కూడా అతనికి వుంది.

తాము వెంకటేశ్వర్లు తండ్రంత బీదవాళ్లు కామనీ సుబ్బారాయుడు తలిదండ్రులంత అనాగరీకులు కామనీ- కిష్టుడికి తెలుసు. అయితే వెంకటేశ్వర్లు చేతిలో పుష్కలంగా డబ్బుంటుంది. విచ్చలవిడిగా ఖర్చుపెడుతూ వుంటాడు. సుబ్బారాయుడు యేరోజు చేతిలో బేడ లేంది బల్లోకి రాడు. మళ్లీ వాళ్ళ నాన్న రోజూ కూలికి పోతూంటాడుట.

మరి తనతండ్రి దర్జాగా నెలకి రెండువందల రూపాయలు సంపాదిస్తున్నా. తనకి బేడయివ్వడేం? పాపం! కిష్టుడికి ఈవిపరీతం అర్థంకావడంలేదు. అతనికన్నా వయస్సులో చిన్నవాళ్లు, చదువులో తక్కువవాళ్లు పైగా వాళ్ళ తండ్రులుఅతని తండ్రి కన్న ఉద్యోగంలో తక్కువవాళ్లు, సంపాదనలో లేనివాళ్లు, హోదాలో ఉధమంవాళ్లు అనా ఏ చిరుతిండికి బడితే ఆ చిరుతిండికీ బొమ్మలకి, టపాకాయలకి, సినిమాలకి అధికంగా ఖర్చుపెడుతూండటం-కిష్టుడికి తల తీసేసినట్లున్నది.

పోతే ఒకందుకు కిష్టుడు గర్వించేవాడు ఆ సుబ్బారాయుడుకానీ, వెంకటేశ్వర్లుకానీ, అలా డబ్బుకర్చుపెట్టే విద్యార్థికాని మంచిగుడ్డలువేసుకొచ్చేవాళ్లుకాదు. ఎప్పుడూ మురికిదుస్తులు, తల దువ్వుకుని బొట్టుపెట్టుకోకుండానే వొచ్చేవాళ్లు అప్పుడు తనకన్నావాళ్లు క్రిందివాళ్ళని సంతోషించేవాడుకిష్టుడు. చదువులోగూడా కిష్టుడుడంత చురుకైనవాళ్ళుకాకపోవటం వల్ల సంతోషం, గర్వం ద్విగుణీకృతం కాసాగింది.

కొన్నాళ్లుగడవగా వాళ్ళకి వాళ్ళఇళ్ళల్లో పూర్తి స్వాతంత్ర్యలున్నవనీ. వాళ్ళంటే తలిదండ్రులకు తగని ప్రేమనీ, కనిపెట్టసాగాడు కిష్టుడు. బడి వొదలగానే కాలవకట్టకి ఈతలుకొట్టటానకి,చింతకాయలుకోసి తినటానికి పల్లెవాళ్ళ గాడిదని యేడిపించటానికి. వెళ్లేవాళ్లు.ఏరోజూహోంవర్కువేసుకువొచ్చేవాళ్ళుకాదు. పాఠాలువొప్పచెప్పే వాళ్ళుకాదు. ఒక్కడికీ పదియెక్కాల పైసరాదు. లెక్కవొకళ్ళకొకళ్ళు చూసి వేసుకోవాల్సిందే కిష్టుడికి వాళ్ళనిచూస్తే విపరీతమైన ఆశ్చర్యం ఎందుకుకలుగుతుందంటే— పంతులుగారు ఎన్నికొట్టినా, తొడపాశాలు పెట్టినా, చెవులు పిండినా, యేడవరునరికదా- ఊ! అనరు ఆ! అనరు, ఇదే గనుక కిష్టుడిపట్ల ఎప్పుడైనాజరిగితే క్లాసంతాదద్దరిల్లేట్టు యేడుస్తాడు.

ఏకారణంచేతనో కిష్టుడితండ్రి విద్యావంతుడై ఉద్యోగస్థుడైనాడు. అదికిష్టుడికి స్వేచ్ఛని ప్రసాదించలేదు, ఒక కాలవకివెళ్ళి ఈతకొట్టటానికి వీల్లేదు. పంతులువెనుక వెక్కిరించటానికి వీల్లేదు, దొంగతనంగా కోళ్ళవారితోట్లో మామిడికాయలు కోయటానికిలేదు.

ఉండివుండి ఒకసారి ఆపిల్లలతోటీసహవాసం చేయాలనిపించింది కిష్టుడికి. కొన్నాళ్ళపాటు వాళ్ళ వెంట తిరిగింటిరిగాడు. కానిపంతులుగారు, అడ్డు పెట్టారు కిష్టుడుతన్నిబ్బయ్యాడు. తండ్రిదాత కొట్టించడంగూడా జరిగింది.

"వాళ్ళవెంట తిరిగావా? వీడొక్కడే చీరేస్తాను! వాళ్లెవరో అడ్డగాదిడల్లాగా చదువూ సంధ్యాలేకండా తిరుగుతూంటే - వాళ్ళవెంట తగుదునమ్మా అంటు తిరుగుతావా? వెధవా? ఈసారి .. " అన్నాడుతండ్రి పేము బెత్తంతో నాలుగు దెబ్బలువేసింతరువాత.

ఉద్యోగస్థులయిళ్ళల్లో పిల్లలు ఎటువంటి నరకాన్ని అనుభవిస్తారో- అవగాహనయింది కిష్టుడికి స్వేచ్ఛనివ్వరు తలిదండ్రులు ఇస్తేచెడిపోతారనే మూత్రాన్నినమ్మి. చివరకు కేవలం అందువల్లనే పెద్దవాళ్ళయింతరువాత ఆ వాతావరణంలో కట్టుదిట్టాల్లో జాగ్రత్తల్లో నియమాల్లో పెరిగిన పిల్లలు తేళ్ళ్యాల్లాగ తయారవడంకూడా కద్దు.

"ఈక్షణాన బేడగనుక తనజేబులోవుంటే-?" అనుకున్నాడు కిష్టుడు, బడివిడిచి వొస్తూ, ఇలా అనుకోవటంలో కొంతతృప్తిని, ఆకలి, బాధని ఒకవిధంగా కిష్టుడు పొందుతున్నాడనేదాన్ని మనం ఊంచనా తేలిగ్గాకట్టొచ్చు.

ప్రొద్దున్న బడలోకి వెంకటేశ్వర్లు బేడపెట్టి కొత్తవస్తువు కొనుక్కొచ్చాడు, అది చూచేందుకు చాలా అందంగాకూడా ఉండటమే కాకుండా, అదిచేసేధ్వనికి కొన్ని సంగీతాలు పుద్భవించి, ఒకఅవ్యక్తానం దాన్ని స్ఫురింపజేస్తుంది, దీన్ని

వెంకటేశ్వర్లు చెట్టుక్రింద సాయిబుదగ్గర కొనుక్కొచ్చాడు. వాడసలే అసాధ్యుడు రోజుకోరకమైనవింత వింతవస్తువుల్ని సృష్టిస్తాడు వెంకటేశ్వర్లటువంటి విద్యార్థులు కొందరుంటారు

పంతులు బయటికివెళ్ళిన సమయంలో దాన్ని కాస్తాబయలుపెట్టాడు. క్లాసులో అందరూదాన్ని చూసి అదిరిపోయారు తరువాత తరువాత సూరిగాడు, సుబ్బారాయుడు- నటేశం వెంటనేవెళ్ళి కొనుక్కొచ్చారు కిష్టుడు తనుగూడా ఒకటి కొందామనుకున్నాడు. కాని, బేడయెక్కడదని? బేడలేకపోవటం కిష్టుడికి రోషాన్ని తెప్పించింది ఆ కొన్న వాళ్లెవరూ కిష్టుడికంటె ధనవంతులు కారు తెలివైనవారుకారు అనుభవించటానికి తెలివికాదుముఖ్యం. ధనం. అనితెలీదు కిష్టుడికి.

ఏంతరోషంవొచ్చినా యేమీ లాభంలేకపోవటం మూలాన గొంతెమ్మ కోరికలు కోరాల్సిన అగత్యం యేర్పడింది చందమామలాంటి పిల్లల పత్రికల్లో ఎక్కడో చదివాడు. కోరుకున్న కోరికల్ని దేవతలు కరుణించి పిల్లలయెడల తీర్చినట్లు అందుకనే " ఈ క్షణాన తనజేబులో ఏ దేవతలో దయతలచి ఒకబేడవేస్తే—?" అనికోరుకున్నాడు. చటుక్కున జేబులో చూసుకుని ఒక్కబలపం ముక్క దొరికే టప్పటికి సిగ్గుపడి వూరుకున్నాడు.

ఇంటికొచ్చి ఆలోచించాడు, బేడ ఎలావొస్తుందా? అని. ఇదివరకు బేడకోసం ఆలోచించాడు కాని, అప్పుడు బేడఅవసరం కనపళ్లేదు. ఇప్పుడు స్పష్టంగా కనబడుతున్నది.

ఇంటోపాచి వూడుస్తుంటే తల్లిదగ్గరకు పరిగెత్తికెళ్ళి నిలబడ్డాడు ఆమె వూడ్చేదల్లాఆగి 'ఏంరా?' అన్నది.

కిష్టుడు ఎందుకనో తను అడగదలిచింది మరిచిపోయాడు. "ఏంలేదు" అంటూ తనగదిలోకి వెళ్ళాడు. తరువాత తననితాను నిందించుకున్నాడు, అసమర్థత్వానికి తిట్టుకున్నాడు ఈతడా తెగించి ధైర్యంచేసి అడుగుదామని నిర్ణయించు కున్నాడు.

అడిగాడు కూడానూ-దేవుడుగదిలో—"వెధవా? బేడనీకెందుకురా? కాస్తలేవు" అన్నది

సహించచ్చి కిష్టుడు సాయంత్రం బళ్లోకి వెళ్లాడు అందరిదగ్గరఆ బొమ్మలువున్నవి. చివరికి రామచంద్రం దగ్గరకూడా వున్నది. వాడు కిష్టుడులాంటివాడే. వాడితండ్రి కాపీ యివ్వడు. మరి ఎలా కొన్నాడో అందరిదగ్గరా ఆ బొమ్మలుండి తనదగ్గర లేకపోవటం ఆ బుల్లిహృదయం మరీ విషాదాన్ని పొందింది. క్లాసులోకూచో బుద్ధి పుట్టలేదు

బయటికొచ్చేశాడు. తలనొప్పిగా వుందని పంతులితో చెప్పి ఇంటికి వొచ్చాడు.

మంచంమీద కూచుని ఆలోచన మొదలుపెట్టాడు అంత చిన్న హృదయానికి అసలు ఆలోచించడం చేతకాక పోవచ్చు ఆలోచనలు గాఢరూపాన్ని దాల్చక పోవొచ్చు. ఆలోచనం వల్లనే అతనికే దెబ్బ తగలొచ్చు. అయితే వీటన్నిటికి కారణం బుర్ర పూర్తివిజ్ఞానాన్ని పొందక పోవటమే కాబట్టి కిష్టుడుకి ఒక తప్పుడు ఆలోచన బాగానచ్చింది. నచ్చచెప్పుకున్నాడు, రోజూ తండ్రి నీళ్లుపోసుకునేప్పుడు చొక్కా దారబంధం ప్రక్కనవున్న వొంకికి తగిలిస్తాడు సగం లైటు వెల్తుర్లో అక్కడికి ఎవ్వరూరారు అమ్మేవస్నా నాన్న వీపు తోమేందుకు అక్కడే వుంటుంది. అప్పుడు నాన్న జేబులోంచి ఒక బేడ సులువుగా తీయొచ్చు.

ఈ ఆలోచన రాగానే అపని చేసినంత సంతోషపడ్డాడు కిష్టుడు, ఈ ఆలోచన దేవతల వల్లనే వచ్చిందనికూడా అతను అనుకోకపోలేదు ఒక పనిచేస్తూ ఇది తప్పా? ఒప్పా? అని ఆలోచించే యింగితజ్ఞానం ఇంకా పెద్దవాళ్ల

ల్లోనే అమల్లో లేదు కనుక కిష్టుడు ఎక్కువ దాన్నిగురించి ఆలోచించలేదు.

యధాప్రకారం చీకటిపడ్డ తరువాత తండ్రి స్నానం చేయటానికి చొక్కా ఆవాంకెకి తగిలించి పెరట్లోకి వెళ్లాడు. ప్రక్కగదిలో తలుపు చాటున వుంది ఇదంతా గమనిస్తూనే వున్నాడు కిష్టుడు కాని ఎందుకనో అతని హృదయంలో వ్యక్తంచేయ వీల్లేని భయం, దడ బయలుదేరింది. సన్నగా. చొక్కాదగ్గరకెళ్ళి జేబులో చేయి పెట్టి వెతుకుతున్నాడు గబగబా. మరి కిష్టుడి దుర దృష్టం కాబోలు జేబున కరుచుకవున్న గ్రైదర్ పెన్ శాస్త్రాజారి క్రింద రాయిమీద పడి మోత మోగింది. కిష్టుడికి చెమట్లు పోశాయి స్తంభించి నిలబడ్డాడు పచ్చునీళ్ళకోసమని ఆ ప్రక్క గది లోకి వొచ్చిన తల్లికి ఈ మోత స్పష్టంగా విన పడ్డది. వెంటనే ఒకచూపు ఇటు చూచింది. కిష్టుడు అదుర్దాగా జేబులో వెతుకుతున్నాడు. 'ఏంవనిరా?' అని తల్లి కేకవేసింది, పెద్దగా.

కిష్టుడు భయంచాత గోడకామకొన్నాడు. వొంటిమీద దెబ్బలు పడినట్టుగానే భావించుకొని కళ్లు మూసుకున్నాడు అప్పుడు కిష్టుడి హృదయంలో ఏమేమి భావాలు వున్నవో మనం చెప్ప లేము. ఏవ్యక్తి చేయజాలని మహాపరాధం చేసి పట్టు పడ్డాడు, తను- అని అనుకోవచ్చు తండ్రి చేతుల్లో చింతబెత్తంతో దెబ్బలు తినబోతున్నాడు తను-అని భయపడొచ్చు. ఈ సంగతులు మాష్టరుకీ పిల్లలకీ తెలిస్తే- అని అవమాన పడొచ్చు.

చెవి మెలేసి పట్టుకుని తండ్రి దగ్గరకు తీసుకెళ్ళింది, తల్లి. లోలోపల తల్లిని కిష్టుడు దూషిస్తున్నాడు. రాక్షసి, మహాకాళి, శూర్పణఖ-ఇంకా యేమేమో పేర్లు పెట్టి తిడుతున్నాడు.

స్నానంచేసి తండ్రి గొప్ప శిక్ష విధించాడు బెంతాడు పట్టుకొని కొట్టాడు, తల్లి అడ్డంవాచ్చింది! ఇల్లా కొట్టటానికి కారణమై ఎందుకు అడ్డం వొచ్చిందో తల్లి తెలుసుకొలేక పోయాడు కిష్టుడు

ఆరాత్రి కిష్టుడికి నిద్రపట్టలేదు. ఎలా పడుతుంది? కొట్టినదెబ్బలు అప్పుడు నెప్పి పుట్టక పోయినా యిప్పుడు నెప్పి పెడుతున్నాయి. కిటికీ లోనుంచి వొచ్చే చల్లగాలికి మరీ. ఇందువల్ల పొందిన అవమానం. యె మిదేళ్ళ పిల్లవాడికి అవమానం ఏమిటి? అసలు గౌరవం, ప్రతిష్ఠ, అనేది ఒకటి యేడిస్తేనేగా.. అవమానం బాధ వుండేందుకు? అని మనం అనుకోవొచ్చు. కాని కిష్టుడు దెబ్బలు తిన్నాననే బాధకంటె, ఇంత రార్థతం చేసి ఆ బొమ్మ కొనలేక పోయానే- అన్న అవమానం జాస్తికా సాగింది. వాడికి రాత్రి ఒంటిగంటవరకూ నిద్రపట్టలేదు

కింటికీలోంచి తెల్లనివెలుతురు మంచమీద పడుతోంటే లేచాడు కిష్టుడు ఇంత ఆలస్యంగా వాడెన్నడూ లేవలేదు. త్వరత్వరగా కాలకృత్యాలు ముగించుకుని పలకాపుస్తకాలు తీసుకొని అరమర లోని పెన్సిలు తీసుకోకుండానే వెళ్ళాడు, బడికి. బడిలో వాడిముఖం మరీ చిన్నదైంది. ఒకవేళ రాత్రి తనకు జరిగిన పరాభవం వీళ్ళకు తెలేసిందేమోనని లోలోపల కుమిలి కుమిలి పోయాడు.

కాని కిష్టుడికి ఆ బొమ్మ కావాలనే వాంఛ తగ్గలేదు. ఏమూలో ఇంకా వుండనే వుంది బడి వించి వొస్తూవొస్తూ రామచంద్రాన్ని అడిగాడు చాటుగా. "మవ్వెక్కడమంచి తెచ్చావు బేడ?" అని.

వాడు రహస్యం చెప్పినట్టు చెప్పాడు-"వెంకటేశ్వరులు యిచ్చాడు నాకు బేడ. అప్పుగా యివ్వమన్నాను"

మళ్ళా రామచంద్రమే ఉపాయం చెప్పాడు, కిష్టుడికి. "నువ్వుకూడా అడుగు యిస్తాడు".

కిష్టుడు అడిగాడు, వెంకటేశ్వర్లుని ముందర లేదన్నాడుకాని. సాయంత్రంయిస్తానన్నాడు. అలాగేనన్నాడు కిష్టుడు.

వెంకటేశ్వర్లు దగ్గర అప్పుగా బేడ తీసుకోవటం యామంత బావుండటంలేదు. కిష్టుడికి అలాగని గత్యంతరం దొరక్క పోయే టప్పటికి అదే మేలనిపించింది

సాయంత్రం బేడతీసుకొచ్చి యిచ్చాడు, వెంకటేశ్వర్లు అయితే ఒక షరతు విధించాడు మళ్లా వారంరోజులలోపల ఖచ్చితంగా యివ్వాలి సరేనని ఒప్పుకున్నాడు కిష్టుడు.

★

వారంరోజులు గడచినవి.

ఈ లోపల కిష్టుడు మళ్ళా తన బేడ పొందటాన్ని గురించి ఎన్నడూ ఆలోచించలేదు షరతు దినం రేపే. సాయంకాలం జ్ఞాపకం చేశాడు, వెంకటేశ్వర్లు. కిష్టుదిహృదయం కలుక్కు మన్నది. ఎలాగో ఓలాగు చూసి యిస్తానన్నాడు, కాని ఆరాత్రి ఎంత ఆలోచించినా యేంవుపాయం తోచలేదు.

తెల్లవారింది. అందరికన్నా ముందరగా బళ్లో కెళ్ళాడు. కిష్టుడు క్షమార్పణ చెప్పుకుందామని. ఎందుచేతనో ఆపూట వెంకటేశ్వర్లు రాలేదు అదీ ఒకందుకు మేలనిపించింది. మళ్ళా బళ్ళో వించి యింటికి వొస్తూవొస్తూ రామచంద్రునితో సంప్రతింపులు జరిపాడు. బేడ అప్పును గురించి.

రామచంద్రం దీర్ఘంగా అన్నాడు-"ఆ వెంకటేశ్వర్లు సంగతి నీకు తెలీదు వాడసలే దుష్టుడు పిల్లల్ని చంపుకుతింటాడు. అందుకనే మరునాడే యిచ్చేశాను, వాడిబేడ. నువ్వు కూడా యివ్వటం మంచిది."

యివ్వలేనని చెప్పటం కిష్టుడికి రామచంద్రం దగ్గర న్యూనతనిపించింది. రామచంద్రం తండ్రి వందరూపాయల ఉద్యోగస్థుడు. తనకొడుక్కి ఎన్నడూ దమ్మిడివ్వడు. అంతవరకు బాగా తెలుసు కిష్టుడికి. మరి బేడ ఎలాసంపాదించాడో! వాడు సంపాదించిన విధాన్ని తెలుసుకొని తను కూడా ఆవిధానాన్నే అనుసరించుదామనుకున్నాడు కిష్టుడు. ఒక్క దొంగతనం మినహాగా

రామచంద్రాన్ని అడిగాడు-"నీవెలా సంపాయించావురా, బేడ?"

కొంచంసేపు తటపటాయించి ఎవ్వరిదగ్గరా అనవద్దని చెప్పి, అటూ ఇటూ చూచి మెల్లగా అన్నాడు, రహస్యంగా-వాడు యేదిమాట్లాడినా రహస్యంగా మాట్లాడుతాడు వాడికదో అలవాటు.

"మా అమ్మనన్ను ఎక్కువగా కోమటింటికి పంపుతూంది. పావలాది కొనుక్కురమ్మంటే మూడణాలిది కొంటాను అణా మిగులుతుంది, ఇలా రెండుమూడు వస్తువుల్లో కొట్టేశామంటే బేడకుపైనే మిగులుతుంది"

ఆనందవాణి

పోస్టుబాక్సు నెంబరు

# 1583

—మేనేజరు

ఇది సబబైన వ్యాపారంగానే తోచింది, కిష్టు డికి. కాని తల్లితండ్రులు కిష్టుడ్నే కోమటింటికి పంపడం బహు ఎక్కువ. ఎప్పుడోగాని పంపరు. అది జ్ఞాపకానికొచ్చి "నన్ను మాఅమ్మ ఎప్పుడోగాని కోమటింటికి పంపదు. అప్పుడు దాకానెట్లా?" అని అన్నాడు కిష్టుడు.

తెలివిలో ఒకర్ని మోసం చేయటంలో ఆరి తేరినవాడు మన రామచంద్రం- "నేను వెంకటే శ్వర్లుతో యేదో ఒకటి చెప్పి ఇంకోవారంరోజుల పాటు ఆగేట్టు చేస్తాలే?" అనాడు

కిష్టుడు రామచంద్రానికి వెయ్యి నమస్కా రాలు పెట్టాడు ఆ క్షణంలో అంతమంచివాడు దేవుడుకూడా కనపడ్డేదు కిష్టుడకి. రామచంద్రం లాంటి వారు తనకు స్నేహితుడుగా వుండటం తన అదృష్టమే ననుకున్నాడు

నాలుగురోజులు గడిచినాకూడా కిష్టుడికి కోమ టింటికి వెళ్లే దివ్యముహూర్తం సమీపించలేదు మాటిమాటికీ తల్లిదగ్గరవెళ్ళి నిలబడ్డాడు. ఏమన్నా చెబుతుందేమోనని. కిష్టుడు దగ్గరవుండగానే రెండుమూడుసార్లు పనిమనిషిని కోమటింటికి పంపించింది. కిష్టుడు వ్యధజెందేవాడు.

రెండోగడువుకూడా సమీపిస్తుంది. కిష్టుడికి ఏమీ పాలుపోలేదు ఆవేళ ఆదివారం. బడికి శలవ. కిష్టుడు ప్రతి ఆదివారమూ అభ్యంగన స్నానం చేస్తాడు. శలవ కనుక వాళ్ళమ్మ ఆరోజే చేయిస్తుంది, అభ్యంగనస్నానం.

స్నానానికి రమ్మనిఅన్నది. కిష్టుడిచొక్కా విడిచేశాడు. ఇంతలో వాళ్ళఅమ్మ మళ్ళాచొక్కా తొడుక్కోమన్నది కోమటింటికి వెళ్ళిరావలసిన పని వున్నదన్నది. కుంకుడుకాయలు తీసుకురావా లన్నది. ఎగిరి గంతేశాడు కిష్టుడు చొక్కా తొడు క్కుని, అర్థరూపాయ తీసుకుని - వాళ్ళమ్మ వెనుక, "జాగ్రత్తగా తీసుకువిరారోయ్. వాళ్లు దగా చేస్తారు, అర్థరూపాయి జాగ్రత్త" అని అంటున్నా వినిపించుకోకుండా పరుగెత్తాడు. అర ణాలవి కుంకుడుకాయలు తీసుకుని, పొట్లం గట్టిగా కట్టించి బేడ జేబులో వేసుకొని వొస్తు న్నాడు. పట్టరాని సంతోషపడుతున్నాడు.

దోవలో వెంకటేశ్వర్లు కనుపించాడు, అల్లంత దూరంగా వుండగానే పిలిచాడు. వాడు పరు గెత్తుకుంటూ వచ్చాడు.

జేబులో బేడతీసి వాడిచేతిలో పెట్టి "నాబాకీ తీరిందోయ్" అన్నాడు కిష్టుడు. వెంకటేశ్వర్లు బేడతీసుకెళ్ళాడు.

కిష్టుడికి ఒక పెద్దభారం తీరిపోయినట్లు ఆనం దం పొందసాగాడు. యింటికొచ్చాడు.

ఆకుంకుడుకాయలు అర్థరూపాయకి రావాల్సిన వాటికంటె చాలాతక్కువ వున్నట్టు కనిపెట్టింది కిష్టుడితల్లి. వెంటనేకొలిచింది, బేడవితక్కువైన వి వెంటనే పనిమనిషినిచ్చి వెనక్కుపంపింది కుంకుడుకాయల్ని కోమటింటికి.

కిష్టుడు కూచున్నవాడు కూచున్నట్టుగానే విశ్వే ష్టుడైపోయాడు. ఇంకొంచంసేపటికి వాడు దొంగ గా, మోసకారిగా నిర్ణయించబడతాడు. వాళ్ళ అమ్మ అందుకు కొడుతుంది తండ్రి ఆమోసాన్ని తెలుసుకొని చింతబెత్తంతోనో, పేముబెత్తం తోనో కొడతాడు. కష్టదు యేదుస్తాడు. పాపం! ఆ పసిహృదయం దెబ్బతింటుంది.

తనుచేసిన తప్పును సమర్థించుకొనే సామర్థ్యం ఇంకా కిష్టుడిలోలేదు రామచంద్రమైనా ఆ వస్తు వును తిప్పికొడితే ఏమిచెయ్యాల్సింది చెప్పలేదు, కిష్టుడు కళ్లుమూసుకొని గోడకానుకొని కూర్చు న్నాడు. పనిమనిషి వస్తూన్నదప్పుడు——

కిష్టుడి గుండెల్లోదడదడ! విశ్వం బైటపడు తుంది—— కిష్టుడికి దెబ్బలుతగులుతవి, అనుభవిం చాలి! మోసాన్ని కప్పిపుచ్చుకొనే తెలివితేటలు తనలో ఇంకాలేనందుకు ?ందించుకున్నాడు, కిష్టుడు.